ముగిసిన ఎన్ఎస్ఎస్ క్యాంప్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : కళ్లేపల్లిలో గత వారం రోజులుగా కాకినాడ ఆదిత్య మహిళా కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహన్ రావు,గ్రామ సర్పంచ్ ప్రతినిధి గంగు నరేంద్ర, ఎంపిటిసి ప్రతినిధి బి.కిషోర్ పాల్గొన్నారు. జగన్మోహన్ రావు మాట్లాడుతూ నేటి యువత ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఇంకా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి,ప్రిన్సిపాల్ కె.శివశంకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు మా కళాశాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలనను సద్వినియోగం చేసుకున్నారని అందుకుగ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ ఎస్పిఓ హరిమానస, పైడిరాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీకాకుళం

శనివారం 15, నవంబర్, 2025

జనవరిలోగా పీఆర్సీ ఇవ్వకుంటే ఐక్య ఉద్యమం

ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : జనవరి నాటికి పన్నెండవ పిఆర్సీ అమలు చేయకపోతే ఐక్య ఉద్యమ బాట తప్పదని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి అన్నారు. రాష్ట్రంలోకి పెట్టుబడులు ప్రవాహం మాదిరిగా వస్తున్నాయని, రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతుందని, ఆర్థిక అభివృద్ధిలో దూసుకుపోతున్నామని విజినరీ నాయకు లుగా చెప్పుకుంటున్న కూటమి నాయకులు మరి ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఉద్యోగులకు రావలసిన ప్రయోజనాలను సకాలంలో ఎందుకు నెరవేర్చలేకపోతున్నారని ప్రశ్నించారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల వివక్షత ఎందుకు చూపుతున్నారన్నారు. రూరల్ మండలంలో రాగోలు, గూడెం, పెదపాడు తండెంవలస, శిలగాం సింగు వలస, బెండివాని పేట, బైరి వానిపేట పాఠశాలలను సందర్శించి విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పని గంటలు ముగిసిన తర్వాత మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల బైరవానిపేట లో ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నూతన మూల్యాంకన విధానాన్ని సవరించాలని, ప్రాథమిక తరగతులకు ప్రస్తుతం జరుగుతున్న సెల్ఫ్ అసెస్మెంట్ పరీక్షల ప్రశ్నాపత్రం మరీ నిడివి ఎక్కువగా ఉందని 50 మార్కులకే పరీక్ష నిర్వహిస్తే బాగుంటుందన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలో అన్ని భాషలకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేయాలని, ఏకోపాధ్యాయ పాఠశాలలకు విద్య వాలంటీర్లను నియమించాలన్నారు. మినిమం టైమ్స్ స్కేల్ ఉపాధ్యాయులు పట్ల ఒత్తిడి తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. 17 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ఒక్క డిఏని మాత్రమే మంజూరు చేసిందని, డిఏ ఎరియర్లు కూడా వెంటనే మంజూరు చేయలేకపోయారని, ఐఆర్ ప్రకటించలేదని, పిఆర్సీ అమలు చేయలేదని ఉద్యోగులకు రావలసిన ఏ ప్రయోజనాన్ని నెరవేర్చలేదన్నారు. జనవరి నాటికి పన్నెండవ పిఆర్సీ అమలు చేయకపోతే ఐక్య ఉద్యమ బాట పట్టనున్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ, రాష్ట్రకౌన్సిలర్‌పి.తమ్మినాయుడు, ప్రధానోపాధ్యాయులు జి.రవి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పోలాకి : నిరుపేద కుటుంబాలు అనారోగ్యంతో వైద్యం కోసం ఎందరో ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారికి ఉచిత వైద్య శిబిరాలు ప్రభుత్వం కల్పించడం వలన ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మరియు నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ పేదల ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని పేదల ఆరోగ్య పరిరక్షణ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సామాన్యులకు ఉచిత వైద్య సేవలు

అందించడం అభినందనీయమన్నారు ప్రస్తుతం కాలుష్యం రసాయనాలు పంట పండించడం కలుషిత ఆహారం తీసుకోవడం శరీరానికి తగిన వ్యాయామం లేకపోవడం వలన అనేక వ్యాధులు బెడదారి పడుతున్నారని వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా తమ రోగాన్ని తెలుసుకుంటే తగిన చికిత్స చేసుకోవడానికి ఆస్కారం దొరుకుతుందని దీంతో వ్యాధి ప్రారంభంలోనే స్వల్పకాలిక చికిత్సలతో నయం చేసుకోవచ్చని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వలన మహిళలకు ఊరట లభిస్తుందని తెలిపారు. ఎంతో ఖర్చుతో కూడిన మామోగ్రఫీ పరీక్షలు తోపాటు గర్భాశయం ముఖద్వారం పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. జేమ్స్ హాస్పిటల్ యాజమాన్యంకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు పోలాకి పిఎసిఎస్ చైర్మన్ ఖైరి భాస్కరరావు సూరపు నారాయణ దాసు కిల్లి వేణుగోపాలస్వామి మైలిపల్లి త్రినాధ రావు బోర వెంకటరమణ మరియు డాక్టర్లు సుమప్రియ ఆరోగ్య విస్తరణాధికారి రవికుమార్ హోమియో డాక్టర్ రజనీకాంత్ నేత్ర వైద్యాధికారి సాంబశివరావు వైద్య సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐతం కళాశాలలో కృత్రిమ మేధస్సు పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని ఐతం ఇంజనీరింగ్ కళాశాలలో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగానికి చెందిన అధ్యాపకులు డా కె.వేణుగోపాల్, డా.అగురు వెంకట సత్యనారాయణ, డాఎం.ఎస్.ఆర్. నాయుడు, శాఖ హెచ్ఒడి డా ఎన్.లక్ష్మీ శ్రీకాంత్‌ల సంయుక్త సమన్వయంతో రచించిన ఎఐ ఫర్ అకాడెమియా ది వరస్ట్ బ్యూటీ అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డైరెక్టర్ కృత్రిమ మేధస్సు ఈనాటి విద్యా వ్యవస్థను కొత్త దిశలో మలుస్తోందన్నారు. మేనేజ్‌మెంట్ స్టడీస్ రంగంలో ఎఐ అనువర్తనాలను విద్యార్థులకు చేరువ చేస్తూ పరిశోధనా అవకాశాలను వెలికితీసే దిశగా ఈ గ్రంథం విశిష్టమైన పాత్ర పోషిస్తుందని భావించారు. అధ్యాపకులు ఎంతో శ్రద్ధతో రూపొందించిన ఈ పుస్తకం విద్యార్థులకు దిశానిర్దేశకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యా రంగంలో ఉన్న జ్ఞాన విస్తరణకు ఇటువంటి గ్రంథాలు ఎంతో ఉపయోగపడతాయని భావించారు. ఈ పుస్తకఆవిష్కరణలో డీన్ఆర్అండ్డి డా డి శ్రీరాములు, డీన్ఐఐసి డా జి.సతీష్ కుమార్ హెచ్ఒడితో సహా అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొని రచయితలను అభినందించారు.

అధిక సంఖ్యలో కేసులు రాజీ కావాలి

విశాలాంధ్ర - సోంపేట : డిసెంబర్ 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్అదాలత్ కార్యక్రమంలో సోంపేట సర్కిల్ పరిధిలో అధిక సంఖ్యలో కేసులు రాజీ అయ్యేలా కృషి చేయాలని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు, జిల్లా 6వ అదనపు న్యాయమూర్తి కోడూరు కిషోర్‌బాబు పేర్కొన్నారు. సోంపేట కోర్టులో శుక్రవారం సోంపేట, కంచిలి, బారువ, మందస పోలీస్ అధికారులు, ఎక్సైజ్‌శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లలోను, ఎక్సైజ్ స్టేషన్‌లోను ఉన్న వివిధ రకాల కేసులను పరిశీలించి కక్షిదారులతో మాట్లాడి ఇరువర్గాల మధ్య రాజీ ప్రయత్నం కుదర్చాలని సూచించారు. ఒక్కొక్క పోలీస్‌స్టేషన్ నుంచి ఎన్ని కేసుల వరకు రాజీ పర్చగలరో సూచించాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన జర్నలిస్టులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

- ఏజీపీ డీవీ వివేకానంద - సీనియర్ జర్నలిస్ట్ మృతికి టెక్కలి ప్రెస్ క్లబ్ ఘన నివాళులు

విశాలాంధ్ర - టెక్కలి : మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకోవాలని సీనియర్ న్యాయవాది ఏజీపీ డివి వివేకానంద వ్యక్తపరిచారు. ఇటీవల సీనియర్ జర్నలిస్ట్ పలు సంస్థలలో పనిచేసిన చౌదరి లక్ష్మణ రావు మృతి పట్ల టెక్కలి ప్రెస్ క్లబ్ ఏపీయూడబ్ల్యూజే టెక్కలి శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మరియు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బెండి నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీపీ వివేకానంద మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను, ప్రజా సమస్యలను తెలియ తజేస్తూ ప్రభుత్వానికి వారధిగా నిలుచున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. ఈ సమావేశంలో ముందుగా చౌదరి లక్ష్మణరావు చిత్రపటానికి ఏజీపీ వివేకానంద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులందరూ పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ లక్ష్మణరావు లాంటి సీనియర్ పాత్రికేయులు మృతి చెందడం పాత్రికేయ లోకానికి తీరని లోటని అన్నారు. ఆయన మృతికి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి నర్సిపురం శేఖర్, సుంకు గోపీనాథ్, అట్టాడ శ్రీధర్, రఘురాం, జర్జన రాంజీ, దుప్పల శ్రీనివాసరావు, రంగబాబు, రాజశేఖర్, చంద్ర, బుజ్జి, రామారావు, రమేష్, తేజ, హరి, పాపారావు, భాస్కరరావు, సంజయ్, ఈశ్వరరావు మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిరిపురం పాఠశాల ఉపాధ్యాయులు ఉదారత

విద్యార్థినికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - మందస : జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలం సిరిపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.తారకేశ్వరరావు ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. సిరిపురం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఝాన్సీ నాయక్ గత కొంత కాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతోందని

తెలుసుకున్న పాఠశాల సిబ్బంది ఆమె వైద్య ఖర్చుల కోసం 23 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మరింత మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆమెను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దువ్వు వైకుంఠ రావు, ఎస్ జగన్నాధరావు, సింహాచల పతి, ఎస్ కామేశ్వరరావు, రవికుమార్ పాడి, ఎస్.సోమనాథ, డి.మోహనరావు, ఎ.ఈశ్వరరావు, ఐ.తనూజా, కె.హరిత, రష్మి పైకాని, ఎస్.విజయ, ఎస్ ఢిల్లీ, ఎస్.నారాయణరావు, కృష్ణారావు, డి.వేణుగోపాల్, బి.చక్రధరుడు, శశి పైకాని, బృందావన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రామరాజు ట్రస్ట్ ఆధ్వర్యంలో నెహ్రూ విగ్రహంనకు నివాళులు అర్పించిన ప్రముఖులు

విశాలాంధ్ర - హిరమండలం : మండలంలోని ధనుపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుంట ముక్కల గోపి అధ్యక్షతన, పాతపట్నం నకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి ఉత్సవ ములు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతి వేడుకలును నిర్వహించడం జరిగింది2024-2025 విద్యా సంవత్సరంలో ధనుపురం గ్రామ టెన్త్ టాపర్ ముప్పల వేణు మాధవి కి రామరాజు అభినందన పురస్కారం, నగదు పురస్కారం ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. పాఠశాల ఆవరణలో ఉన్న నెహ్రూ విగ్రహానికి జాతీయ నూలు పోగులు వేసి నివాళులర్పించారు. విద్యార్థి తల్లిదండ్రులైన ముప్పల శ్రీరాములు పార్వతి దంపతులకు, జడ్పీ.హెచ్.ఎస్. తంప ప్రధానోపాధ్యాయులు సిహెచ్. రమణకి ట్రస్ట్ తరఫున ఘనముగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ మండల టీడీపీ అధ్యక్షులు దారపు డిల్లేశ్వరరావు, హిరమండలం మండ విద్యాశాఖ అధికారి కిలారి రాంబాబు, సారవకోట మండల విద్యాశాఖ అధికారి మడ్డు వెంకటరమణ మాట్లాడుతూ నెహ్రూ స్వాతంత్ర్య సమరయోధునిగ, భారత ప్రధానిగా, భారతదేశానికి ఎంతో సేవ చేశారు. నెహ్రూ కి పిల్లలు అంటే ఎంతో ఇష్టమని, తన పుట్టినరోజున బాలల దినోత్సవంగా జరుపుకోవాలని కోరారని అన్నారు. అలీన ఉద్యమ రూపకర్తగా, ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ప్రత్యేక స్థానంలో నిలిపారు. భారత దేశంలో అనేక ప్రాజెక్టులు నిర్మించి భారతదేశాన్ని సస్యశ్యామలం చేశారని అన్నారు. టెన్త్ టాపర్ వేణు మాధవిని అభినందిస్తూ- ఇష్టపడి చదివితే దేన్నైనా సాధించవచ్చునని నిరూపించావు.ఉన్నత శిఖరాల అధిరోహించి దేశానికి ఎంతో సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి తూలుగు షణ్ముఖరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గేదెల ఢిల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎస్. శ్రీదేవి, ఎం.శ్రీధర్, కె.ధర్మారావు, ఎం.జయరాజ్, కె.చిరంజీవులు, గ్రామ పెద్దలు ఎ. గోవిందరావు, ఎం. విశ్వనాథం, ఎ. శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్ పంపిణీ

విశాలాంధ్ర - మందస : మండలం కొండాలోగాం ఎంపిపి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పలాస లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామంలో విద్య వైద్య సదుపాయాలతో పాటు మొక్కలు పెంచడం ఉచిత వైద్య శిబిరాలును విద్యార్థులకు ఉన్నత చదువులకు ప్రోత్సాహిస్తామన్నారు. గిరిజన విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేయడంతో గిరిజనులు లయన్స్ క్లబ్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెప్పల కృష్ణమూర్తి,తమ్మినాన మాధవరావు, హెచ్‌వై దోర, సింధరి మధు, నెమలిపురి నారాయణరావు పాఠశాల హెచ్ఎం జగదీశ్వరరావు, ఉపాధ్యాయులు ఆంజనేయులు, ఉదయ్ కిరణ్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గీతాంజలి స్కూల్లో చైల్డ్ సేఫ్టీ వారోత్సవాలు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక గీతాంజలి స్కూల్లో చైల్డ్ సేఫ్టీ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎస్విసిటి(నరసన్నపేట), పదాల చారిటబుల్ ట్రస్ట్(కాకినాడ) ప్రతినిధులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిల్లలపై లైంగిక దాడి నివారణ కోసం, పిల్లలను రక్షించడం కోసం పర్సనల్ సేఫ్టీ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు సూచనలు చేశారు. అలాగే నాలుగు జిల్లాల్లో చైల్డ్ సేఫ్టీ వారోత్స వాలు ఈనెల 14, 18, 19,20 వ తేదీల్లో నిర్వహిస్తామని తెలిపారు. అంతరం గీతాంజలి స్కూల్లో 130 మంది విద్యార్థులతో చైల్డ్ సేఫ్టీ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్విసిటీ ప్రతినిధులు, పదాల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, గీతాంజలి స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - పలాస : చిల్డ్రన్స్ డే సందర్భంగా శుక్రవారం పలాస మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో బాల బాలికలకు న్యాయ మూర్తి మరియు మండల న్యాయ సేవా సంఘ అధ్యక్షులు యు.మాధురి సూచనల మేరకు పలాస బార్ అసోసియేషన్ తో కలసి ప్రత్యేక కార్యక్రమం నిర్వ హించారు. విద్యార్థులందరికీ స్వీట్స్ మరియు పెన్నులు, పుస్తకాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్, జాయింట్ సెక్రెటరీ జిఎంఎస్ అనిల్ రాజ్, సీనియర్ న్యాయవాదులు ఎల్.చంద్రశేఖరరావు, టి.శ్యాం సుందర్రావు, కే.లోకేశ్వరరావు మరియు పాఠశాల ఉపాధ్యక్షులు శ్రీమతి జీ.ధనలక్ష్మి, రంగారావు, చాందిని పాల్గొన్నారు.

17న విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస మండలం తొగరాం సబ్ స్టేషన్ లో ఆర్డిఎస్ఎస్ పనుల్లో భాగంగా నూతన వీసీబీ ఏర్పాటు వలన ఈనెల 17వ తేదీన సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమ వారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తొగరాం, దూసి పేట, కొర్లకోట, జీకే వలస, నిమ్మతొర్లాడ, పాతూరు, కొరపం, హనుమంతుపురం, చీమలవలస, పీర్ సాహెబ్ పేట, కలివరం, తమ్మయ్యపేట సరఫరా ఉండదని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తారు..?

పోలాకి, జెడ్పీటీసీ డా.కృష్ణచైతన్య

విశాలాంధ్ర - నరసన్నపేట : జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తారని పోలాకి, జడ్పిటిసి, డా.ధర్మాన కృష్ణ చైతన్య కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయం ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విలేకరులతో మాట్లాడుతూ గత కొద్ది రోజులు కొద్దిరోజుల క్రితం తుఫానుకు తడిచిపోయిన, రంగు మారిపోయిన ధాన్యాన్ని కల్లంపై నిల్వ చేసుకునే పరిస్థితి రైతులకు ఏర్పడిందని విమర్శించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి గతంలో జిల్లాకు వచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని చెప్పి, నేటికి రోజులు గడుస్తున్నా, ఇప్పటివరకు కేంద్రాలను తెరవకపోవడం రైతులపై ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో తెలియజేస్తుందన్నారు. జిల్లాలో 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేవలం కాగితాలకే పరిమితమైందని దుయ్యబట్టారు. రంగు మారిన ధాన్యాన్ని ఇంట్లో పెట్టుకోలేని రైతు, ప్రైవేటు దళారులను ఆశ్రయించి, క్వింటాళ్ళకు రూ.500 నష్టానికి అమ్ముకుంటున్నారని తెలిపారు. జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రి, రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, 48 గంటల్లో రైతులు ఖాతాలకు డబ్బులు చెల్లిస్తున్నామని చెప్పిన మాటలు, ఇంకా అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రైతుల కోసం వైసిపి ప్రభుత్వం గతంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు. సకాలంలో రైతన్నకి యూరియా అందించలేని ప్రభుత్వం, సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతుల వద్ద ఉన్న తడిచిపోయిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో రైతుల సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తామని కృష్ణ చైతన్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, చింతు రామారావు, రాజాపు అప్పన్న, బగ్గు రమణయ్య, కనపల శేఖర్ రావు, వైశ్యరాజు కేశవరాజు, దండి జయప్రకాష్, దామ మన్మధరావు, పాగోటి గోవిందరావు, కనపల అరవింద్, గొల్లంగి అసిరితాత, తోట భార్గవ్ పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

కె.ఎన్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్కా కృష్ణయ్య

విశాలాంధ్ర - మందస : శ్రీకాకుళం అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో ఈ నెల 16న జరగనున్న రాష్ట్ర సదస్సు ను విజయవంతం చేయాలని కె.ఎన్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్కా కృష్ణయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం, హరిపురం మార్పు గ్రంథాలయం ప్రాంగణంలో కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో "భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం" అనే నినాదంతో కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి వ్యతిరేక నిర్ణయాలను అడ్డుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. "భారత రాజ్యాంగం ప్రతిపాదించిన వ్యవస్థలు ఆర్ఎస్ఎస్ అధీనంలోకి వెళ్లడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని" పేర్కొన్నారు. అంబానీ ఆధాని వంటి వ్యక్తుల ప్రయోజనాల కోసం ప్రకృతి వనరులు బలైపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నవంబర్ 16న జరిగే సదస్సులో"భారత రాజ్యాంగం రాజ్యాంగ వ్యవస్థల కాషాయీకరణ" అనే అంశంపై ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ యస్.డి.ఏ. పాల్, రాష్ట్ర కార్యదర్శి కె. కృష్ణ తదితరులు ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం, దళిత సంఘాలు, హక్కుల సంఘాలు, ప్రగతిశీల విద్యార్థులు, అభ్యుదయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డీటీఫ్ నాయకులు కోత.ధర్మారావు, రైతు నాయకులు హేమరావు.చౌదరి, పుచ్చ దుర్యోధన, కోర్లన గంగారావు, నల్ల హడ్డి, మురిపుంటి గంగయ్య, ధర్మారావు సోమనాథం పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - పోలాకి : గ్రామాల్లో ప్రజా సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన వినతలను సరిచేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలో కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ మేరకు ఆయన ప్రజల నుంచి వచ్చిన పలు వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించడం జరిగిందని, ఈ అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. నిర్వహించిన ప్రజా దర్బార్‌లో వినతులను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

గ్రంధాలయాలు.. విజ్ఞాన వీచికలు

వారోత్సవాలను ప్రారంభించిన వైస్ ఎంపీపీ లోతుగెడ్డ

విశాలాంధ్ర - కొత్తూరు : గ్రంధాలయాలు విజ్ఞాన విచికలు జ్యానోదయాన్ని కలిగించే ఆధునిక ఆలయాలు అని కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం జాతీయ గ్రంధాలయాల వారోత్సవాలులొ భాగంగా ఆయన ఇక్కడ శాఖా గ్రంధాలయం లొ ఉత్సాహాలు ను జ్యోతి నీ వెలిగించి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా యువత విద్యావంతులు. నిరుద్యోగులు గ్రంధాలయాలు ను ఉపయోగించుకోవాలి అని అన్నారు అంతకు ముందు గ్రంధాలయాధికారి ఇందిరా మాట్లాడుతూ శాఖ గ్రంధాలయంలొ అన్ని వర్గాల పాటకులకు కావలసిన పుస్తకాలు. ఉన్నాయి కంప్యూటర్ సిస్టమ్ ఉంది ఇంటర్నెట్ ఉచితం అన్నారు వీటిని యువత. నిరుద్యోగులు బాగా ఉపయోగించు కోవాలి అని ఆమె అన్నారు. వారోత్సవాలల్లో 7, రోజులు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలొ స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి. పెద్దలు మాజీ సర్పంచ్ ఎల్.లక్ష్మి నారాయణ. విజ్ఞాన భారతీ స్కూల్ ప్రిన్సిపాల్ కె.శ్రీరాములు మాజీ సర్పంచ్ వెంకట కృష్ణ తదితరులు న్నారు.

జాతీయ స్థాయి టెన్నికాయిట్ క్రీడలో ప్రవీణ్‌కుమార్ ఎంపిక



విశాలాంధ్ర - పలాస : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి బీఎస్సీ కంప్యూటర్ సైన్స్‌లో విద్యనభ్యసిస్తున్న కొవ్వూరు ప్రవీణ్ కుమార్ జాతీయ స్థాయి టెన్నికాయిట్ పురుషుల విభాగంలో పాల్గొనేందుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి తెలిపారు. ఇటీవల పలాస ప్రభుత్వ క్రీడా మైదానంలో జరిగిన అంతర్ కళాశాల టెన్నికాయిట్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన ప్రవీణ్, అనంతరం బాపట్ల జిల్లా చీరాలలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా టెన్నికాయిట్ పోటీల్లో మొదటి ఆరు స్థానాల్లో చోటు దక్కించుకొని తన ప్రతిభను నిరూపించాడని, త్వరలో జమ్మూ కాశ్మీర్‌లో జరగనున్న జాతీయ స్థాయి టెన్నికాయిట్ క్రీడలకు ప్రవీణ్ ఎంపికయ్యాడని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.మధు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ కఠోర శ్రమ, పట్టుదల, దీక్షతో సాధించిన ఈ విజయానికి హర్షం వ్యక్తం చేస్తూ, అతనికి శిక్షణ అందించిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.మధును అభినందించారు. ప్రవీణ్‌కు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

ఘనంగా బ్రిలియంట్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - టెక్కలి : నేటి బాలలే రాబోయే కాలంలో దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే భావి భారత పౌరులు కావాలని బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి అన్నారు. మండలంలోని స్థానిక శ్రీనివాస నగర్ సమీపంలో ఉన్న బ్రిలియంట్ స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెహ్రూ కు చిన్నపిల్లలంటే ఇష్టమని ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవాలని విశేషమని విద్యార్థులకు తెలిపారు. చిన్నారులు చదువుతోపాటు కలలు నేర్చుకోవాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణగా విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పెద్దలను గౌరవిస్తూ వారి మార్గదర్శకత్వంలో నడిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం సంస్కృత ప్రదర్శనలలో భాగంగా నిర్వహించిన పిల్లలు బాలల గీతాల అందర్నీ ఎంతో అలరించాయి. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భర్తకు ముఖాగ్ని పెట్టిన సహధర్మచారిని

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలంలోని జర్జంగి పంచాయతీ గుంజిలోవ గ్రామానికి చెందిన తిర్లంగి లక్ష్మణరావు (35) శుక్రవారం తన స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన సహధర్మచారిని రోహిణి ముఖాగ్ని పెట్టడంతో అంత్యక్రియలకు హాజరైన ప్రతి ఒక్కరు కంటతడిపెట్టుకున్నారు. జీవిత భాగస్వామి రుణం ఈ రకంగా తీర్చుకుందని పలువురు కన్నీటి పర్యంతులయ్యారు. వీరికి కుమారులు శ్రావన్ (6), నితిన్ (4)లతో పాటు వృద్దురాలు అయిన తల్లి ఉన్నారు. ఈయన మరణవార్తవిని పరిసర గ్రామాల్కైన ఊడికలపాడు, కోటబొమ్మాళి, కొత్తపేట, జర్జంగి, హరిశ్చంద్రపురం, యలమంచిలి, వెంకన్నపేట గ్రామాలకు చెందిన వందలాదిమంది స్నేహితులు, బంధువులు అశ్రునయినాలతో అంతిమ యాత్రలో పాల్గొన్నారు. వీరితో పాటు పలు రాజ కీయ పార్టీలకు చెందిన ప్రముఖులు పార్థవ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే గ్రామస్థులు కూడా ఈ అంతమయాత్రలో పాల్గొన్నారు.మృతుడు భార్యకు ఓదార్చటానికి ఎవ్వరి తరముకాలేదు. లక్ష్మణరావు కోటబొమ్మలి మెయిన్ రోడ్ లో కొన్ని నీళ్ల గా చికెన్ సెంటర్ నడుపుతూ మండల ప్రజలకు సుపరిచితుడు. కాగా వివాద రహితుడు కావడం వల్ల లక్ష్మణరావు మృతి అందరినీ కలవరపరిచింది.

మోడల్ నవోదయ పరీక్షను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మందస : ఒడియా మీడియంలో చదువుతున్న విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మోడల్ నవోదయ పరీక్షను ఈ నెల 16న ఆదివారం మందసలో నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగదీష్ బడిత్య, దాసరి ఈశ్వరరావులు తెలిపారు. మైనారిటీ విద్యార్థులను ప్రోత్సహించాలని ఈ పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబురావు తెలిపారు. ఈ సదావకాశాన్ని జిల్లాలో గల వివిధ మండలాల ఒడియా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పూర్వపు జిల్లా కార్యదర్శి రాజన పరమేశ్వరరావు తెలిపారు. పాల్గొనే విద్యార్థులు 9010441414, 9133772634 నెంబర్లు కు సంప్రదించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ సహాధ్యక్షులు ప్రియాంక మహారాణ, పూర్వపు మండల గౌరవ అధ్యక్షులు జయరామాలి, మండల పూర్వపు అధ్యక్షులు పిన్నింటి కొండలరావు, ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్ మహారాణా, మరియు యుటిఎఫ్ సీనియర్ కార్యకర్తలు అరుణ్ కుమార్ పాడి, ప్రవీణ్ ప్రధానో, ఉమా భిస్వాల్, పాలిన సాయికుమార్, ఖగేష్ కంసు తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ ఉద్యమంలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - టెక్కలి : ప్రతి ఒక్కరూ స్థానిక వస్తువులను ఉపయోగిస్తూ స్వదేశీ ఉద్యమంలో భాగ్యస్వాములు అయ్యే విధంగా ఆలోచన చేయాలని స్వదేశీ కో ఇన్చార్జ్ బైపల్లి రాజేశ్వరి అన్నారు. మండలంలోని స్థానిక ఓ ప్రైవేట్ కళాశాలలో బిజెపి మండల అధ్యక్షులు జర్జన రాంజీ ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక వస్తువులు ఉత్పత్తులను వినియోగించి దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయాలని అన్నారు. దీనిపై యువత ముందుకు అడుగులు వేయాలని బిజెపి ఈ స్వదేశీ ఉద్యమాన్ని మరలా ప్రారంభించిందని ఈ ఉద్యమంలో యువత విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ప్రతి ఇంటా స్వదేశీ... ఇంటింటా స్వదేశీ అనేది కేవలం నినాదం కాదని మన దేశాన్ని స్వయం సమృద్ధి వైపు నడిపించే ఒక మంత్రమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నడుపూరు లక్ష్మీనారాయణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, పెద్ద లక్ష్మీపురం సర్పంచ్ అభ్యర్థి అన్యపు ఉమామహేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీను, రాజారావు, జగన్నాథం, శ్రీను, చిరంజీవి, కిషోర్, నాగేంద్ర, వంశీ, లక్కీ తదితరు సభ్యులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే మంచి పౌరులు

వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ఆర్.రజని

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : చదువు తో పాటు క్రమశిక్షణ అలవ రచడం ద్వారానే విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దగలం అని డా. బి. ఆర్. అంబేద్కర్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ఆర్.రజని పేర్కొన్నారు. పాత హౌసింగ్ బోర్డు కాలనీ లోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో శుక్రవారం సాయంత్రం జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చదువు తో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సమయపాలన, సర్దుకుపోవడం, పరిశుభ్రత తదితర అంశాల ఆధారంగా ఎంపికైన కే. తేజశ్రీ, భానుశ్రీదాస్, ఎస్. వైష్ణవి, ఎల్. నిఖిల్, బి. తనుశ్రీ, బి. సంతోషిలక్ష్మి, ఎన్. నిషిత, బి. చైతన్య, డి. ఇందు, బి. మంజూష లను ఉత్తమ విద్యార్థి పురస్కారం తో సత్కరించారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ బి. కిరణ్ కుమార్, కో ఆర్డినేటర్ లు నిరోషా, దేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల గూర్చి అవగాహన సదస్సులు

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : మండలంలో సరుబుజ్జిలి, చిన్నకాగితాపెల్లి పంచాయతీలో శనివారం నిర్వహించిన గ్రామసభల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల గూర్చి అవగాహన సదస్సులు జరిపారు. 2026 -27 సంవత్సరముగాను చెరువులు కాలువులలో జరపబోయే పూడికి తీత పనులను గూర్చి, ఇతరేతర పనులు గూర్చి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కూలీల వేతనం గూర్చి చర్చలు జరిపారు. రైతులకు, రైతు కూలీలకు ఉద్యానవనం సాగు గూర్చి తెలియపరుస్తూ వారికి కావలసిన పండ్లు, కూరగాయలు మొక్కల పెంపకం గూర్చి తెలియజేశారు. మునగ, జీడి మామిడి మొదలగు మొక్కలు పెంపకానికి ఆసక్తి కలిగిన రైతుల పేర్లను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయల సెక్రటరీ లు, పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బొడ్డేపల్లి హరిబాబు, ఆమదాలవలస ఏఎంసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రతినిధి ఎండ రామారావు, మండల తెలుగుదేశం యువత అధ్యక్షుడు దవల సింహాచలం, కూటికుప్పల కోటేశ్వరరావు, వాడవలస వెంకటేశం, సీపాన జనార్దన రావు, ఇల్లాకుల ప్రకాష్ రావు, మెట్ట రామ్మోహన్ రావు, పాతిన రామారావు, ఎండ అన్నం దొర, ఎం.ఎస్.ఆర్.జి.ఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీల రైతులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

బీహార్‌లో ఎన్డీఏ చారిత్రాత్మక విజయం

విశాలాంధ్ర - టెక్కలి : ఈనాటి బీహార్ ఎన్నికల ఫలితాలు రానున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలలో ఇతర పార్టీలకు ఇచ్చిన రెఫరెండం అని బీజేపీ నాయకులు డా. హనుమంతు ఉదయ్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన ఫలితాలు నరేంద్రమోదీ నాయకత్వ పటిమ పై ఉన్న ప్రజల నమ్మకానికి నిలువెత్తు నిదర్శనంగా అభి వర్ణించారు. దశదిశలా నాయకులు నరేంద్ర మోదీ విజయదుంధుభి మ్రోగించిన మోత కాంగ్రెస్, కమ్యూనిస్టు మరియు అవినీతిపరుల గుండెల్లో వణుకు పుట్టిస్తుందిఅని, రాహుల్ గాంధీ చేసిన చౌకబారు కూతలు అతని అసమర్థతకు నిదర్శనమని, తనవ్రేలుతో తన కన్ను పొడుచుకోవటమే అని ఉదయ్ భాస్కర్ కాంగ్రెస్ వైఖరిపై మండిపడ్డారు. ఇప్పటికైనా రాహుల్ గాంధీ అవలంభిస్తున్న దేశద్రోహ చర్యలకు స్వస్తి పలకటం శతథా, సర్వదా సమంజసమని ఉదయ్ భాస్కర్ అన్నారు.

ప్రపంచ మధుమేహ దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - హిరమండలం : శుక్రవారం హిరమండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద, మరియు పిహెచ్‌సి పరిధిలోని హిరమండలం లోని 1, 2, 3 సచివాలయల్లోను అంబావిల్లి, కిట్టల పాడు, సబ్ సెంటర్ల వద్ద ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవంను జరుపుకున్నారు. హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన ర్యాలీ నిర్వహించి మధుమేహ వ్యాధి గ్రస్తులకు వైద్యాధికారి డా.ఏ గౌతమి అవగాహన కల్పించారు. మధుమేహ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, మరియు వ్యాధి సోకినవారు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు పిహెచ్ఎన్ఆర్ ఆదిలక్ష్మి, హెచ్‌వి రోజారమణి, ఆరోగ్య సహాయకులు వివిఎం.వెంకటరాజు, జి.రామారావుతో సరోజినీ, ఫార్మసిస్ట్. జ్యోతి పాల్గొన్నారు. సబ్ సెంటర్ లవద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు దేవిక, కవిత పాణిగ్రహీ, ఎవిసీత, బిజ్యోతి, స్వర్ణ మరియుఎ ఎన్ఎంలు దమయంతి. సిహెచ్ రామాబాయి, సిహెచ్ లక్ష్మి, జ్యోతి మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఎస్పీను కలిసిన బీజేపీ మండల అధ్యక్షులు

విశాలాంధ్ర - టెక్కలి : ఇటీవల సంతబొమ్మాళి బీజేపీ నూతన మండల అధ్యక్షులు గా దేవపల్లి కామయ్య నియమితులైన సందర్భంగా టెక్కలి డిఎస్పి డి.లక్ష్మణరావును శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా దుస్సాల్వతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు బైపల్లి పరమేశ్వరరావు, సెక్రెటరీ బైపల్లి రాజేశ్వరి, నాగరాజు, పాపారావు పాల్గొన్నారు.

బాధితులకు మాజీ మంత్రి డాక్టర్ సీదిరి పరామర్శ

విశాలాంధ్ర - పలాస : వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు యం.పి.పి స్కూల్‌లో మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా వంట వండుతున్న సమయంలో ప్రెజర్ కుకర్ పేలడంతో ముగ్గురు మహిళలు బైనపల్లి మోహిని, బైనపల్లి హేమ, ముల్వల దశమిలకు తీవ్రమైన గాయాలు కావడంతో పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన తెలిసిన వెంటనే మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి గాయపడిన వారిని పరామర్శించారు. గాయాల తీవ్రత గురించి వైద్యులతో సమగ్రంగా మాట్లాడి, వారికి మెరుగైన వైద్యం అందించాలంటూ సూచించారు. బాధితుల కుటుంబాలకు ధైర్యం చెప్పిన డాక్టర్ అప్పలరాజు తన వంతుగా ఆర్థిక సహాయం కూడా అందించారు.

జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు



విశాలాంధ్ర - సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండల కేంద్రములో జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా సరుబుజ్జిలి గ్రంథాలయంలో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని 58వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మధుసూదన్రావు, మండల విద్యాశాఖ అధికారి బాలరాజు, గ్రంథాలయ నిర్వాహకులు, స్థానిక వి.ఆర్.ఓ. గుణుపూర్ విశ్వనాథం, మండలం తెలుగు యువత అధ్యక్షులు ధవళ సింహాచలం, కోమనబెల్లి రవికుమార్, మండలం ఎస్. సి. సెల్ అధ్యక్షులు ఇల్లకుల ప్రభాకర్, స్థానిక పాఠశాల విద్యార్థుల పాల్గున్నారు.

బీహార్‌లో ఎన్నికల విజయం కొత్తూరులో బీజేపీ సంబరాలు

విశాలాంధ్ర - కొత్తూరు : బీహార్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అనూహ్య విజయం సాధించడం పట్ల కొత్తూరు మండలం బీజేపీ శ్రేణులు విజ్యోత్సవ సంబరాలు నిర్వహించారు బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాలుగు రోడ్డు కూడలిలో సమూహంగా ఏర్పడి పీఎం నరేంద్ర మోడీ కీ, బీజేపీ కీ అనుకూలంగా జైజై అంటూ నినాదాలు చేసారు ప్రధాన మంత్రి మోడీ సారధ్యం గల ప్రభుత్వం దేశభివృద్ధికి బీహార్ ప్రజలు అనుకూలంగా ఓటు వేశారు అని బీజేపీ కొత్తూరు మండల కమిటీ అధ్యక్షులు బూరాడ భాస్కర్ రావు. ఆ పార్టీ సీనియర్ నేత వలరౌతు ప్రసాద్ రావు లు అన్నారు ఈ సందర్భంగా పటాస్ పేల్చి సంబరాలు చేసారు ఒకరికొకరు స్వీట్స్ తినిపించు కున్నారు.

కొత్తూరులో ఘనంగా సత్యసాయి శత జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కొత్తూరు : మండల కేంద్రం కొత్తూరు వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో సత్యసాయి బాబా వారి శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు గారు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సత్య సాయిబాబకు భక్తి గణం ఉన్నారు త్రాగు నీటికీ కటకట లాడే అనంతపురం జిల్లాకు వేలకోట్లు రూపాయలు వ్యయంతో సత్యసాయి ట్రస్ట్ అక్కడ ప్రజలకు మంచి. నీరు అందించారు విద్యాలయాలు వైద్యాలయాలు నెలకొల్పి మానవ రూపం లో ఉన్నా మహనీయులు శ్రీ సత్య సాయి అని వైస్ ఎంపీపీ లోతు గెడ్డ అన్నారు అందరు అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్య క్రమంలో లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు, లోతుగెడ్డ భగవాన్ నాయుడు, పొగిరి రవి, టంకాల విశ్వేశ్వరరావు, కోరాడ వెంకట రమణ, సంతోష్ పాల్గొన్నారు.

వోల్ట్రాన్ భాగస్వామ్యంతో టాటా ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా. ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత మరియు సవాహమీని అందించేలా రూపొందించ బడ్డాయన్నారు. టాటా.ఈవీ మెగాచార్జర్‌ల నెట్‌వర్క్ ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుందని, ఈ కార్యక్రమం ద్వారా, టాటా. ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపిఓలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్థ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్‌లను వాటిలో 500 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయన్నారు. "వోల్ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్ లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్ట మొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ అతివేగ ఛార్జింగ్ కూడళ్లు ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా.ఈవీ మెగాచార్జర్ లు ఉన్నాయన్నారు. వోల్ట్రాన్ ప్రతినిధి రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లా డుతూ, "ఆంధ్రప్రదేశ్ తెలంగాణలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్‌తో కూడిన టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్ లను ప్రారంభించడానికి టాటా.ఈవీ తో భాగస్వామ్యం అయ్యామని చెప్పారు. శ్రీకాకుళం, విశాఖ పట్నం, విజయవాడ హైవే (ఎన్ హెచ్16) లోశ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమ హేంద్రవరం, ఎలూరు మరియు విజయవాడ మధ్య ప్రయాణించే ఈవీ యజమానులు టాటా.ఈవీ, వోల్ట్రాన్ మెగా చార్జర్, శ్రీకాకుళం, టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్, గన్నవరం, టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్, రాజానగరం, టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్ అనకాపల్లి వద్ద విశ్రాంతి తీసుకొని చార్జింగ్ చేసుకోవచ్చన్నారు. శ్రీకాకుళం విజయవాడ కారిడార్ వెంబడి ప్రతి స్టేషన్‌లో అధిక విశ్వసనీయత గల ఆరు చార్జింగ్ కనెక్టర్లు, పరిశుభ్రమైన శౌచాలయాలు మరియు కేఫేటేరియాలు ఉన్నాయని చెప్పారు.

గ్రంథాలయాన్ని సంరక్షించుకునే బాధ్యత మన అందరిపై ఉంది

విద్యాశాఖ అధికారులు దేవేంద్రరావు, పద్మనాభం

విశాలాంధ్ర - మెలియాపుట్టి : శాఖా గ్రంథాలయాన్ని సంరక్షించుకునే బాధ్యత మన అందరి పైనే ఉందని మండల విద్యాశాఖ అధికారులు దేవేంద్రరావు, పద్మనాభం, స్థానిక ఎస్సై రమేష్ బాబులు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శాఖ గ్రంథాలయ అధికారిని అనురాధ నేతృత్వంలో మెలియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక శాఖ గ్రంథాలయంలో శుక్రవారం నాడు బాలల దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనే మెలియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక శాఖ గ్రంథాలయంలో రామాయణ, మహాభారత, ఇతిహాస గ్రంథాలతో పాటు విద్యార్థులు, యువకులకు పోటీపరీక్షలకు కావలసిన కాంపిటేటివ్ పుస్తకాలతో పాటు చిన్న పిల్లలకు విజ్ఞానాన్ని అందించే ఎన్నో పుస్తకాలు శాఖా గ్రంథాలయంలో ఉన్నాయని అయితే స్లాబ్ పాడై పోయి నీరుకారి పుస్తకాలు, పేపర్లు పాడైపోతున్నాయని ఈ క్రమంలో వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆ దశగా మనందరం కృషి చేద్దామని వక్తులు పలువురు మాట్లాడారు. ఇదే విషయమై ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినప్పటికీ నేటికిని ఎటువంటి మార్పు జరగలేదని ఇప్పటికైనా స్థానికులు, యువకులు, అభివృద్ధి చేయాలనే కాంక్ష ఉన్న పెద్దలతో పాటు గ్రామస్తులు, యువకులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు దేవేంద్రరావు, పద్మనాభంతో పాటు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, గ్రంథాలయధికారిని అనురాధ, విశ్రాంత గ్రంథాలయధికారి కాళ్ళ రాజు, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, సహాయకురాలు హేమలత, పాఠకులు గణేశు, ప్రియాంక, స్వాతి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బాల్యంలోనే బంగారు భవితకు బాటలు వేయాలి

ఇస్కఫ్ జిల్లా అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రతి మనిషి భవిష్యత్తుకు బాల్యంలోనే బాటలు పడతాయని ఇస్కఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకాకుళం పట్టణంలోని పి.ఎస్.ఎన్.ఎం. పాఠశాలలో ఇస్కఫ్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి హక్కులు, సంక్షేమం, విద్య సంబంధించిన విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకుగాను ప్రతియేటా ఈ బాలల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవదత్త మాట్లాడుతూ మన దేశ మొట్ట మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి నాడు ఈ బాలల దినోత్సవం జరుపుకుంటామన్నారు. బాలలంటే నెహ్రూకు చాలా ఇష్టంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇస్కఫ్ గౌరవ అధ్యక్షులు బుడుమూరు శ్రీరామమూర్తి , గేదెల ఇందిరాప్రసాద్, రాష్ట్ర సంఘం సభ్యులు ఎం.వి.మల్లేశ్వరరావు, గురుగుబెల్లి నాగభూషణరావు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మాధవరావు, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

రాష్టస్థాయి పోటీలకు మాణిక్యపురం విద్యార్థులు

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్- 19(ఎస్జిఎఫ్) బేస్బాల్ బాయ్స్ అండ్ గర్ల్స్ క్రీడా పోటీలకు రాష్ట్రకి ముగ్గురు విద్యార్థులు 9వ తరగతి నుంచి సమీరా సాయి, అంజలి సాయి, 10వ తరగతి నుంచి నౌపడ ఝాన్సీలు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మజ్జి వైకుంఠరావు తెలిపారు. ఈ నెల 15 నుంచి 17 వరకు అన్నమయ్య జిల్లా కోడూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల వద్ద శుక్రవారం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, రవికుమార్ మహంతి, ఎం.తోటారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సంతోషిమాత ఉజ్జాపన

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం రాజపురం గ్రామంలో వెలసియున్న సంతోషిమాత ఆలయంలో మహిళలు కుంబాలు పెట్టి, 16 శుక్రవారాలు పాటు అమ్మవారికి వివిధ పూజలు చేసి అత్యంత నియమ, నిష్టలతో అమ్మవారిని భక్తిశ్రద్దలతో పూజించి శుక్రవారం వ్రతం పూర్తవ్వడంతో పసుపు కుంకుమలతో అమ్మవారిని పూజించి, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని గ్రామంలో మేళతాళాలు, వివిధ వీధి నృత్యాలతో గ్రామంలో ఊరేగించి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టు ప్రక్కల గ్రామాలతో పాటు, ఒడిషా గ్రామాల నుంచి కూడా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - కవిటి : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం నెలకుంటుందని ఎస్విజె డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.భాస్కరరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూని వర్సిటీ ఆదేశాలు మేరకు ఎస్విజె డిగ్రీ ఎన్ఎస్ఎస్ యూనిట్ -1,2 విద్యార్థులు నెలవంక, దుర్గంపుట్టుగలో ప్రత్యేక సేవా శిబిరం 5వ రోజు కార్యక్రమం చేపడుతున్నారు. ఈ సందర్భంగా నెలవంక గ్రామంలో స్వచ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. పరిసరాలు పరిశుభ్రత గురించి ఇంటి ఇంటికి వెళ్లి వివరించారు.నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆటలు పోటీలు చేపట్టారు. ఎన్ఎస్ఎస్ పిఓ ఆర్.మహేష్, వాలంటీర్స్ పాల్గొన్నారు.

బీహార్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘన విజయం

విశాలాంధ్ర - పోలాకి : బీహార్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని ప్రజలు తమ విశ్వాసాన్ని తాటి చెప్పారని బిజెపి నాయకులు కిల్లి లక్ష్మణరావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కృషికి బీహార్ ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈ సందర్భంగా పోలాకి లో సాయంకాలం బిజెపి నాయకులు కార్యకర్తలు కేక్ ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ఈ విజయం పట్ల సంబరాలు జరుపుకున్నారు.

గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలు : జిల్లా గ్రంథాలయ ఉద్యమ సంస్థ కన్వీనర్

విశాలాంధ్ర - ఆమదాలవలస : భారతదేశ స్వతంత్ర ఉద్యమానికి గ్రంథాలయాలు కేంద్ర బిందువుగా ఉండేవని జిల్లా గ్రంథాలయ ఉద్య మ సంస్థ కన్వీనర్ బుడుమూరు సూర్యారావు అన్నా రు. ఆమదాలవలస పట్టణంలో ఉన్న గ్రంథాలయ శాఖలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ 1968వ సంవత్సరం నుంచి భారత దేశములో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. దేశం మొత్తం ఒక లక్ష గ్రామీణ గ్రంథాలయాలు ఉంటే అందులో ఆంధ్రప్రదేశ్లో 2500 పైబడి పౌరు గ్రంథాలయాలు ఉన్నాయని తెలియజేశారు. అదేవిధంగా మనం పన్నుల ద్వారా ఒక రూపాయి కడితే అందులో 8 పైసలు చెస్ రూపాన ప్రభుత్వంకు కోట్లు రూపాయలు వెళుతుంది, కానీ ప్రభుత్వం ఆ డబ్బును గ్రంథాలయాలకు వినియోగిం చట్లేదు అని అన్నారు. పన్నుల ద్వారా వచ్చిన డబ్బు ను ప్రభుత్వం ఖర్చు పెడితే గ్రంథాలయాల్లో భవన నిర్మాణానికి, మౌలిక సదుపాయాలకు, ఉద్యోగాల కల్పనకు, పని చేసిన ఉద్యోగస్తులకు జీతభత్యాలకు ఆ డబ్బు పనికొస్తుందని తెలిపారు. గ్రంథాలయాలు యువతకు, మహిళలకు, పెద్దలకు, అందరికీ అల వాటు కావాలని దాని ద్వారా రీడింగ్ హ్యాబిట్స్ ఇంప్రూ వ్ అవుతాయని, అలాగే ఆటిట్యూడ్ మారుతుందని, బిహేవియర్ చేంజ్ అవుతుందని, జ్ఞానాన్ని నేర్చుకుం టారని తెలియజేశారు. విశిష్ట అతిథి జలుమూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా అందరూ కూడా వాట్సాప్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్ సోషల్ మీడియా వేదికలు, ఎక్కు వ కావడం వల్ల గ్రంథాలయాలపై ఆసక్తి తగ్గిందని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల కు వచ్చి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపుని చ్చారు. గ్రంథాలయ అధికారి అన్నెపు కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయ శాఖలో పుస్తక ప్రదర్శన అలాగే పాటల పోటీలు, క్విజ్, వ్యకృత్వ పోటీలు, వ్యాసరచన రంగవల్లికలు, చిత్రలేఖనం వారం రోజులు జరుపుతామని అన్ని స్కూల్స్ ,కళాశాలలో ప్రతిభ వంతులైన విద్యార్థులను గుర్తించి ఆఖరు రోజున రోటరీ క్లబ్, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవార్డులు ప్రధాన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంస్థ ఏఈ డి .మనోహర్రావు, అలాగే రిటైర్డ్ టీచర్ తమ్మినేని సూర్యనారాయణ, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

పిల్లలను చదించే బాధ్యత నాదే

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం గొండ్యాలపుట్టుగ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసైనికుడు బైరెడ్ల రమేష్ కుటుంబాన్ని శుక్రవారం రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్, జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లోళ్ల రాజేష్ పరామర్శించారు. మృతి చెందిన రమేష్కు ముగ్గురు పిల్లలు ఉండడంతో వారిని కళ్యాణి విద్యాసంస్థ యందు చదివించే బాధ్యత తమదేనని వారిని అక్కడ చేర్పించి ఉన్నత చదువులు చదివిస్తామని తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు బైరెడ్ల ప్రకాష్, బైరెడ్ల జానకిరావు, కె.జగదీష్, చీకటి. కృష్ణయ్య, శ్రీను, ప్రసాద్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మండల కేంద్రం సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు జె.చిన్నవాడు, ఏ అర్జునుడు సర్పంచ్ లక్ష్మీ అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కే కాంతారావులు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. ముందుగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం వారోత్సవాలు ప్రాధాన్యతను గ్రంథాలయం అధికారి రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు కూచెట్టి భానుప్రకాష్, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం

ఏ.రామారావు, కె.శంకర్ భవిత స్కూల్ హెచ్ఎం భాస్కర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయబాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి రోషిణి ఆదేశాలు మేరకు విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు మండల న్యాయవాధుల సంఘం అధ్యక్షులు ఎల్.శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో డి.గోవిందరావు, ఉపాధ్యాయులు ఎస్. సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

మందస : మండలం కొత్తపల్లి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయుడు కూన వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రస్తుతం ఎస్ ఏ 1 పరీక్షలు జరుగుతున్నప్పటికి, నేటి పరీక్షను 20వ తేదికి వాయిదా వేయడంతో, ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ, జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కబడ్డీ,మ్యూజికల్ చైర్, డస్టర్ వంటి ఆటల పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది ఆర్థిక సహకారం తో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటుగా, ప్రత్యేకమైన వంటకాలు ఏర్పాటు చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి భీమారావు, జి జానకమ్మ, ఎం లక్ష్మణరావు, ఎ అప్పారావు, బి పాపమ్మ, ఎం చిత్రసేను,జి సూర్యనారాయణ,ఎం దామోదరం,జి గోపాలకృష్ణ ,బి రమేష్ , ఎస్ హారిక మరియు మధ్యాహ్న భోజన సిబ్బంది, ఆయాలు పాల్గొన్నారు.

మందస : స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాన్ని గ్రంథాలయ అధికారిణి జె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు పుస్తక పఠనానికి మరియు గ్రంథాలయ సేవలకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు తమ జ్ఞానవృద్ధికి గ్రంథాలయాలను మరింతగా ఉపయోగించుకోవాలని, విద్యార్థుల్లో పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సూర్యోదయ పాఠశాల డైరెక్టర్ నాగేశ్వరరావు, సర్పంచ్ ప్రతినిధి లక్ష్మణరావు, పంచాయతీ బిల్ కలెక్టర్ కులదీపు తదితరులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థులు, పలువురు అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఆమదాలవలస : ఆమదాలవలస పట్టణంలోని భవిత హై స్కూల్లో చాచా నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినో త్స వం శుక్రవారం వేడుకగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా చిన్నారులు వేషధారణలు అలాగే చిత్ర ప్రద ర్శనలు గేయాలకు డాన్సులు అలరించాయి. పట్ట ణంలోని పలు పాఠశాలల్లో పిల్లల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులు పిల్లలు మమే కమై చాచా నెహ్రూ పుట్టినరోజు విశేషాలను తెలుసు కున్నారు. అంత కుముందు చాచా నెహ్రూ చిత్రపటం వద్ద పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. కరస్పాం డెంట్ సువ్వారిమురళీధర్ రావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనేలా చిన్ననాటి నుంచే విద్యార్థులు మంచిగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సువారి సునీత హెచ్ఎం కే వెంకటేశ్వర్రావు విద్యార్థులు ఉపాధ్యాయు లు తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సోంపేట : సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు, పాటలు నిర్వహించి వారిలో ఉత్సాహాన్ని రేకెత్తించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.మోహనరావు, ఎజిఎంఓ పి.రజనీకుమారి, జి.వెంకట రావు, ఎన్ఎస్ఎస్ అధికారులు రామినాయుడు, యుగంధర్, ప్రవీణ్కుమార్, కల్పన, శ్రవణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలాకి : నేటి బాలలే రేపటి బంగారు భవితకు చిన్నారుల చిరునవ్వులు అని నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన అన్నారు. పోలాకి శేఖ గ్రంథాలయము అధికారి కింజి రాపు మానస ఆధ్వర్యంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం బాలల దినోత్సవం పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పలువురు ప్రజా ప్రతినిధులతో సమన్వయకర్త బగ్గు అర్చన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ

కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ మండల అధ్యక్షులు ఎం.వెంకటప్పలనాయుడు పిఎసిఎస్ అధ్యక్షులు బైరి భాస్కర్ రావు ఎంపీటీసీ ప్రతినిధి తూలుగు అశోక్ తెంబూరు గౌర్నాయుడు అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి : నేటి పిల్లలే రేపటి దేశానికి నిజమైన శక్తి స్వరూపాలని కూటమి నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక సంభాన వీధి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని బి రూపవతి ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ భారత దేశ తొలి ప్రధాని నెహ్రూ దేశానికి చేసిన సేవలను గురించి పిల్లలకు వివరించారు. నేటి పిల్లలే రేపటి దేశానికి నిజమైన శక్తులని అన్నారు. గ్రంథాలయాలను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించారు. గ్రంథాలయ సేవలను యువత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించి విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కోళ్ల లవ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, టిడిపి నాయకులు దల్లి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి రెయ్య ప్రీతేష్ చంద్ర, కార్యదర్శి పీపుల్ పరిదా, బిజెపి నాయకులు బూరి నరేంద్ర చక్రవర్తి, శాసనపురి శీను, హెచ్ఎం జి మోహన్, లైబ్రేరియన్ జి ప్రసాద్ మాస్టర్, పీజీ రెడ్డి, ఆర్గనైజర్ సెక్రెటరీ ఎస్ కిరణ్, జనసేన కార్యకర్త అట్టాడ శ్రీధర్, ఆర్టీసీ సూపర్వైజర్ ఆర్ ప్రసాద్, గ్రంథాలయ సహాయకురాలు అమ్మనమ్మ, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి : మండలంలోని స్థానిక వంశధార, ఆదిఆంధ్ర వీధి అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ అభివృద్ధి పౌరులని అన్నారు. ఎప్పటినుండే చిన్నారులకు వివిధ ఆకర్షణీయ బొమ్మలను చూపిస్తూ విద్యపై మరింత ఆసక్తి చూపే విధంగా విద్యను నేర్పించాలని తెలిపారు. అనంతరం నెహ్రూ యొక్క జీవిత చరిత్రను చిన్నారులకు తల్లిదండ్రులకు వివరించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు వాణిశ్రీ, అనిత, సహాయకురాలు విజయ గర్భిణీలు, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కవిటి : మన జీవనంలో బాల్యం అద్భుతమైన వరమని, బాల్యం క్రమ శిక్షణాయతముగా సాగితే విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించగలరని ప్రధానోపాధ్యాయులు చిత్రి ఈశ్వరరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ముత్యాల పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మొదటి ప్రధానిగా దేశానికి చేసిన సేవలు గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు, చిత్రలేఖనం, కవితల పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంగి నాగేశ్వరరావు, కృష్ణ, సింహాచలం,అప్పలరాజు, నాగమణి, సంతోషి కుమారి, యోహన్, మొర్రి గోపి, విద్యార్థులు పాల్గొన్నారు.

బొరివంకలో...

కవిటి మండలం బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖ అధికారి-2 సనపల రామకృష్ణ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి1 ధనుంజయ మజ్జి పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో...

కవిటిలోని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కోలాహలంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఆశయాలను ప్రతి ఒక్క విద్యార్థి కొనసాగించాలని పాఠశాల కరస్పాండెంట్ లోల్ల రాజేష్ అన్నారు.ముందుగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పండి బిందుమాధవి,ఏవో రాణి, ఉపాధ్యాయులు సంతోష్, శ్రీదేవి, భానుమతి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు .

కవిటిలో...

కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కే సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆయన సేవలు గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జీ.విష్ణుమూర్తి ,పి.హరి,కె. ఉగాదినాయుడు,డి. అనసూయ,బి.శ్రీనుబాబు,జె. పాపారావు, కె.కరుణశ్రీ, డి.రమేష్, ఎల్.ఆనంద్, జనార్దన్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీకే పాలెంలో...

కవిటి మండలం పెద్ద కర్రివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం.మురళీ ప్రకాష్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ ధనుంజయ మజ్జి పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు పాపారావు, కుముదకరరావు, రామకృష్ణ, రామ చంద్రరావు, మురళీధర్, రామారావు, ధర్మారావు,కె. లింగరాజు, డి.లింగరాజు, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

బి వి కే లో...

కవిటి మండలం కే కొత్తూరు భారతీయ విజ్ఞాన కేంద్రం వారి అర్ష విజ్ఞాన పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్య మార్పు అనిల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్, లెమన్ స్పూన్, కుర్చీలాట, పరుగు పందెం, కబడ్డీ, ఖోఖో మూడు విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ సిబ్బంది శిరీష, కృష్ణ కుమార్, జ్యోతి, మాదికమ్మా, సుహాసిని, రాజేశ్వరి, జ్యోతి, ఢిల్లీరావు, ధర్మారావు, సరిత, లక్ష్మి, ఝాన్సీ, నిర్మల సుహాసిని పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం లోని పలు పాఠశాల లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల జాతీయ బాలలదినోత్సవము ఘనంగా నిర్వంచారు. పాటశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట.గంగన్న నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆరికివలస పాఠశాల లో హెచ్ ఎం ఎల్వి రమణ, దేపల్లివాని పేటప్రాథమిక పాఠశాలలో కొన్న లింగరాజు, సంతబొమ్మాళి మండల పరిషత్ మోడల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అంగురు రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆధ్వర్యంలో బాలలు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీజీపురం పాఠశాల లో ఏర్పాటు చేసిన సభలో ప్రధానోపాధ్యాయులు బాలలదినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ స్వతంత్ర భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూకి బాలలంటే ఎంతో మక్కువని నెహ్రూజీ మరణానంతరం, పిల్లల పట్ల ఆయనకున్న మక్కువ మరియు వారి అభివృద్ధికి గౌరవంగా ఆయన జన్మదినం - నవంబర్ 14న బాలలదినోత్సవాన్ని జరుపుకోవాలని పార్లమెంటులో తీర్మానం చేశారని తెలిపారు. ఈనాటి బాలలే రేపటి పౌరులని బాలల భవిష్యత్ పైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని తెలిపారు. అనంతరము విద్యార్థులు బాలల దినోత్సవ గేయాలుఆలపించారు. విధ్యార్థులు వేసిన గాంధీ, నెహ్రూ, భగత్ సింగ్, ఝాన్సిలక్ష్మీబాయి వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు అందచేశారు. ఈకార్యక్రమములో ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, శారదాంబ, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, బి.శ్రీనివాస్, అన్నాజీ, మురళీధరరాజు, రాము, పి.శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మ నాయుడు, కె.శ్రీనివాసరావు, లక్ష్మణమూర్తి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు సి.ఆర్.పి గిరి పాల్గొన్నారు.

బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం

- సంబరాలు జరుపుకున్న ఎచ్చెర్ల ఎన్డీయే కూటమి నాయకులు
- హాజరైన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో శుక్రవారం రణస్థలం మండల కేంద్రం లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఈఆర్ మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ సర్కార్ దేశానికీ, రాష్ట్రానికి ఎంత అవసరమో ఈ ఎన్నికలు నిరూపించాయని, దేశాన్ని ఒక త్రాటిపై నడిపే నాయకుడు ప్రధానమంత్రి నరేంద్రమోడీ అని ప్రజలు బలంగా నమ్మకం వ్యక్తం చేయబట్టే ఈ ఫలితాలని, అందుకు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఎన్డీయే ప్రభుత్వం పనితీరు కూడా ఒక చక్కని ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో లంక శ్యామలరావు, డీజీఎం ఆనందరావు, పిసిని జగన్నాథం నాయుడు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము అనంత్ మహంతి కల్పన శ్రీనివాసరావు, దన్నాన మహేష్, కలిశెట్టి రామారావు, రెడ్డి కోటేశ్వరరావు, దన్నాన రవీంద్ర, సంబాన రమేష్, కెల్ల హేమంత్, కొత్తకోట్ల సత్యామప్పడు, జక్కంపూడి రామ్మోహన్, దన్నాన స్వామి నాయుడు, పాశపు వెంకటరావు, దన్నాన రాజేంద్ర, కాయిత రమణ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల పాత పీఆర్సీ బకాయిలు తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల పీఆర్సి, డిఆర్ బకాయిలు తక్షణమే చెల్లించాలని పెన్షనర్ల సంఘం ప్రధాన కార్య దర్శి బొడ్డేపల్లి జనార్ధన్ రావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్టిటిఓ కార్యాలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల సమస్యలపై అనుసరిస్తున్న వైఖరిని సంఘ గౌరవాధ్యక్షులు బొడ్డేపల్లి మోహనరావు ఖండించారు. గ్రాడ్యుటి, సరెండర్ లీవ్లను తక్షణమే ఎంకాష్ చేయాలని సంఘ కోశాధికారి హెచ్వి.సత్యనారాయణ అన్నారు. ఈ సమావేశంలో బెండి సూర్యనారాయణ, పివి నరసింహులు, కె.జనార్ధన రావు, పి.బానోజీరావు, కే సంజీవరావు, బి.నారాయణరావు, చిట్టయ్య, నూక సూర్య నారాయణ, బివి.రమణ, వాసుదేవరావు, కుమార్ కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కాకినాడ శ్రీ ఆదిత్యలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్థానిక శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల రోడ్డు లోగల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో భారత ప్రథమ ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకుని 58వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ యన్ వీ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జిజివి సుబ్రహ్మణ్యం, డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ హెడ్ జె.ప్రభాకర్ మరియు లైబ్రేరియన్ శ్రీ కృష్ణారావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా మేధా సంపత్తి పెరుగుతుందని, భాషా నైపుణ్యం పెరిగి చక్కని వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవచ్చు అన్నారు. విద్యార్థులందరూ పుస్తక పఠనం ఒక అలవాటుగా చేసుకున్నట్లయితే కమ్యూనికేషన్ మరియు మంచి భావ ప్రకటన అలవర్చుకోవచ్చని తెలిపారు. లైబ్రేరియన్ కృష్ణ రావు విద్యార్థులకు ఈ 58వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ మరియు వక్తృత్వ మరియు క్విజ్ పోటీలు నిర్వహించబడతాయని విద్యార్థులందరూ ఆయా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు.

సృజనాత్మకంగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : జీవితంలో ఉన్నత స్థానాలు పొందడానికి తగిన సాధనతో పాటు ఆలోచన ధోరణి కూడా ముఖ్యమని జాగృతి సంస్థ వ్యక్తిత్వ వికాస నిపుణులు గణపతి అన్నారు. తేలుకుంచి గ్రామంలో స్థానిక డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాన్ని శుక్రవారం సందర్శించిన ఆయన విద్యార్థులకు గ్రామస్తులకు వ్యక్తిత్వ వికాసం గూర్చి వివరించారు. విద్యార్థులు ఉద్యోగార్థులు సృజనాత్మకంగా వ్యవహరించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించడమే కాక కార్య సాధన సాధ్యమని అన్నారు. సంస్కారవంతమైన జీవితాన్ని గడపాలని విద్యార్థులకు సూచించారు. ఎన్.ఎస్.ఎస్ పి.ఓ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు ఆ గ్రామం మీదుగా మండలంలో వివిధ గ్రామాలకు రాకపోకలు సాగించే వాహన దారులకు హెల్మెట్ల వినియోగంపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం, భూలోకమాత, త్రినాథ స్వామి ఆలయం, రామాలయం, శివాలయం, అమ్మరివారి ఆలయాలను ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు నీటితో కడిగి శుభ్రపరిచి స్థానికుల ప్రశంశలు అందుకున్నారు. గ్రామ సర్పంచ్ రాజశేఖర్, మాజీ ఎమ్పీటీసి సూర్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

విద్యార్థులు విభిన్న ప్రతిభను కనబర్చాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : బాలల దినోత్సవ వేడుకలను స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. అత్యంత ఘనంగా జరిగాయి. పాఠశాల సి.ఈ.ఓ కార్యదర్శి జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు తహాశిల్దార్ ఎన్. వెంకట్రావు, ఎం.ఈ.ఓ కె.అప్పారావు, హైకోర్టు న్యాయవాది ఎన్.విశ్వనాథ్, హిందీ భాష పండితులు ఎల్.చిరంజీవిరావులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. మాజీ భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహాశిల్దార్ వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై దృష్టిని నిలపాలని, ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని ఆ దిశగా సాధన చేయాలని అన్నారు. న్యాయవాది విశ్వనాథ్ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. మీనా బజార్ పేరుతో విద్యార్థులు వివిధ రకాల వంటలతో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ను అతిధులు ప్రారంభించారు. సైన్స్ ఏఐ ఎగ్జిబిషన్లో సుమారు 30 కి పైగా మోడల్స్ ను విద్యార్థులు అత్యద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీసేందుకు, వారిలో ప్రయోగాల పట్ల జిజ్ఞాస పెంచేందుకు సైన్స్ ఎగ్జిబిషన్స్ తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐ.బి.పండా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిణి సయదాసుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.